గిలిగింతలు పెట్టే కథ

బత్తుల వెంకట దుర్గా ప్రసాదరావు

'తు' తూర్చింది

కౌంటర్‌లో డబ్బు చెల్లించి 'రిసీట్'ని తీసుకున్నాను.

బోయ్ లోపలికి పంపాడు.

"గుడీవినింగ్ సర్" అన్నాను.

"యస్" అంటూ తనకెదురుగా ఉన్న కుర్చీ చూపిస్తూ-"కూర్చోండి" అన్నారు డాక్టర్. ఆయన జనరల్ కన్సల్టెంట్ కమ్ సెక్సాలజిస్ట్.

కూర్చున్నాను. 'రిసీట్'ని డాక్టర్ ముందు పెట్టాను.

దాన్ని చూసి "యస్" అన్నారు డాక్టర్ - తలెత్తి నన్ను చూస్తూ.

"సర్"

"చెప్పండి" రిసీట్‌ని పక్కన పెడ్తూ అన్నారు డాక్టర్.

"మరే, రేపు రాత్రి..'ఫస్ట్ నైట్'...సర్" చెప్పాను, మెల్లి మెల్లిగా.

"గుడ్. వాట్ నెక్స్ట్" అడిగారు డాక్టర్.

"నాకు ఎటువంటి ఎక్స్‌పీరియన్స్ లేద్సార్" చెప్పాను.

"భలే, 'ఫస్ట్ నైట్'కి ఎక్స్‌పీరియన్స్ ఏమిటి?" చిన్నగా నవ్వేరు డాక్టర్.

"మరే, ఆడపిల్లల్ని చూడడమే తప్ప..ఏ ఆడ పిల్లతో నాకా అనుభవం లేదు" చెప్పాను.

"గుడ్. వెరీ గుడ్. అది మంచి నడవడే..ఇంతకీ మీ ప్రోబ్లమ్ ఏమిటి?"

"నేను యంసీఏ వరకు చదివాను. యల్‌కేజీ నుండి ఎక్కడా ఫెయిల్ కాలేదు. కేంపస్ సెలక్షన్స్‌లో జాబ్‌కి సెలెక్టయ్యాను. మొదటి 'పెళ్ళిచూపులు'లోనే సక్సెసయ్యాను"

"గుడ్" అన్నారు డాక్టర్.

"అన్నింటా ఫస్ట్ అటెంప్టులోనే సక్సెస్ అవుతూన్న నాకు 'ఫస్ట్‌నైట్'లో అదే సక్సెస్ లభిస్తుందనిపించడం లేదు. ఏదో భయం.."

"ఎందుకు టెన్షన్ అవుతున్నారు?"

"ఫెయిలయ్యి నా భార్య చెంత నవ్వుల పాలవుతానేమోననిపిస్తోంది సర్"

"వై? అదే... ఎందుకు? మీకు అమ్మాయిలతో అనుభవం లేదన్నదా కారణం? లేకా ఇంకేదైనా ఉందా?"

"అదే సర్. తొలిసారి కొత్త అమ్మాయి వద్ద మూవ్ అవ్వాలి"

"అంటే, పాత అమ్మాయి దగ్గరేమైనా మూవ్ అయిన అనుభవం ఉందా!" అంటూ నవ్వేరు డాక్టర్.

నేను చిన్నబుచ్చుకున్నాను.

"నో...నో..నో..మీరు మరోలా ఫీలవ్వవద్దు. జెస్ట్ రిలాక్స్ చెయ్యాలని అలా జోకేశాను" చెప్పారు డాక్టర్.

నేను సర్దుకుంటున్నాను.

"కూల్ హోండ్సమ్. మీది సమస్యే కాదు. అవగాహన లేదు అంతే.."

డాక్టర్ వంకే చూస్తున్నాను.



ఆయన నా కుటుంబం గురించి వివరాలు అడిగారు.

అన్నింటికీ సమాధానాలు ఇచ్చాను.

తర్వాత నా ఫ్రెండ్స్ గురించి అడిగారు డాక్టర్.

"నాకాట్టే స్నేహితులు లేరు" చెప్పాను.

"మీకు ఒంటరితనం అంటే ఇష్టమా?" అడిగారు డాక్టర్ సడన్‌గా.

"యస్సార్. చాలా మట్టుకు ఒక్కడినే ఉంటాను" చెప్పాను.

"మీ హాబీలు" అడిగారు డాక్టర్.

"పుస్తకాలు. పుస్తకాలు బాగా చదువుతాను"

"ఏ టైపు బుక్స్?"

"క్లాస్‌కు..నా సబ్జెక్టుకు సంబంధించినవే.." చెప్పాను.

"మీ భార్యతో మీకు ఫ్రెష్ రిలేషనా?" అడిగారు డాక్టర్.

"అవున్సార్. పెళ్ళితోనే మా మధ్య పరిచయం ఏర్పడింది" చెప్పాను.

"ఓ.కే. మీ భార్యతో ఏమైనా మాట్లాడేరా ఈమధ్య"

"నో సర్"

నా వంక తదేకంగా చూస్తున్నారు డాక్టర్.

"అన్నీ పేరెంట్సే చూసుకుంటున్నారు. పెళ్ళి చూపులప్పుడు ఆమెను చూశాను. నచ్చింది. తర్వాతర్వాత అన్నీ పెద్దవాళ్ళ

మరో 'మాయ'

ఛార్మికి 'మంత్రి' సినిమాలోని 'మహా..మహా..' పాట తెగ పాపులారిటీ తెచ్చింది. ఇంగ్లీషు-తెలుగు భాష కలగలిసిన ఈ పాటకి ఛార్మి సెక్సీ స్టెప్పులు కుర్రప్రేక్షకుల్ని హుషారెక్కించాయి. ఇప్పుడు ఛార్మి తాజా చిత్రం 'మాయ గాడు'లో కూడా ఇలాంటి 'మాయ' పాట ఒకటి వుందని ఫిలింనగర్ న్యూస్. వేణు హీరోగా నటిస్తున్నప్పటికీ ఈ పాటతో (డాన్స్) ఛార్మికి మరింత క్రేజ్ రావచ్చని అంచనాలు వేస్తున్నారు. అతి త్వరలోనే ఈ 'తెంగ్లీషు' పాట అంటే తెలుగూ ఇంగ్లీషు కలిసిన పాట మన ముందుకు వస్తుందిట.

నమక్షంలోనే జరిగిపోతున్నాయి" చెప్పాను.

"ఓ.కే. మీ భార్య ఏం చదివారు?" అడిగారు డాక్టర్.

"సోషియాలజీలో పీజీ" చెప్పాను.

"గుడ్..మీ ఫస్ట్‌నైట్‌న మీరు కోరుకుంటున్నట్టు సక్సెస్ పొందాలంటే.."

డాక్టర్‌వంక ఆర్తిగా చూస్తున్నాను.

"ఆమెతో మీరు మొట్టమొదట కులాసాగా మాట్లాడాలి. మీ మధ్య చనువు ఏర్పర్చుకోవాలి. తర్వాత ఆటో మాటిక్‌గా మీ కోరిక తీరిపోతుంది" చెప్పారు డాక్టర్ మామూలుగా.

నాకు అర్థం కాలేదని చెప్పాను.

"అర్థం కాకపోవడానికి ఏముంది. మీరు మాటలు కలపండి...సున్నితంగా, సరళంగా సంభాషణలు క్రియేట్ చేసుకోండి. అవే మీ మధ్య దూరాన్ని తగ్గిస్తాయి. దాంతో ఆమెని మీరు కోరుకున్న మాదిరిగా ఆమెని అందుకోగలరు..పొందగలరు. సో, గుడ్‌లక్" అని ముగించారు డాక్టర్.

ఆ తర్వాత ఆయన ఏమీ మాట్లాడలేదు.

నేను "వెళ్ళనా?" అడిగాను.

"హుషారుగా" అన్నారు డాక్టర్ చిన్నగా నవ్వుతూ.

నేను ఇంకా కదలలేదు.

డాక్టర్ లేచి నిల్చున్నారు. చేయి ముందుకి చాచి "వెర్ గుడ్ లక్. రేపురాత్రి కూడా - ఫస్ట్ అటెంప్టులోనే మీరు సక్సెస్ అవ్వుతారు" అన్నారు నమ్మకంగా.

నేను ఆయన చేతిని అందుకొని, "థాంక్స్" చెప్పి బయటికి వచ్చేశాను.

☆ ☆ ☆

రమ్యంగా అలంకరింపబడిన ఆ గదిలో నేను, నా భార్య మిగిలాం- మిగతా వారు అప్పుడే బయటికి వెళ్ళిపోయారు.

ఎవరో బయట నుండి గది తలుపు మూసేశారు "లోపలి గడియ పెట్టుకోండి" అనేసి.

నా భార్య ఆ పని చేసింది.

పరిమళాలు ఉత్సాహపరుస్తున్నాయి.

ఎన్నో చోట్ల చదివినట్టు, చూసినట్టు - నా భార్య పాల గ్లాసుతో నా చెంతకి రాలేదు!

నేను వింతగా చూస్తున్నాను. అస్తవ్యస్తంగా కదిలాను. ఏం చెయ్యాలో తోచడం లేదు.

అప్పుడే- "కూర్చోండి" అంది నా భార్య కుషన్ ఛైరుని చూపిస్తూ.

వెళ్ళి కూర్చున్నాను.

ఆమె వచ్చి నాకెదురుగా ఉన్న మరో ఛైరులో కూర్చుంది.

"నా పేరు తులసిశ్రీ. ముద్దుగా 'తుల' అని పిలుస్తారు" అంటూ ఆమె మాటలు మొదలుపెట్టింది.

"మీకు ఇష్టమైనట్టు మీరు నన్ను పిలవవచ్చు. అది నాకు సంతోషమే" అంది చిన్నగా నవ్వుతూ.

"తుల..బాగుంది" అన్నాను.

తర్వాత్తర్వాత మా మధ్య ఎన్నెన్నో మాటలు...

నాలో క్రమేపీ నిలకడ నిబ్బరమైంది స్థిరంగా. దాంతో తదుపరికి సమాయత్తం కాగలిగాను.

నా భార్య దరికి వెళ్ళాను.

ఇద్దరం మంచం చేరాం.

ఆమె సాంగత్యం నన్ను హుషార్ పరుస్తోంది.

ఆ తమకంలోనే మా తనువులు ఏకమయ్యాయి చాలా సునాయాసంగా.

'నేను సక్సెస్ అయ్యా - ఫస్ట్ అటెంప్టులోనే 'ఫస్ట్ నైట్'లో'

అదే అన్నాను నా భార్యతో ఉత్సాహంగా.

"నో... నో... నేను అలా పాస్ చేశాను" అంది నా భార్య ముచ్చటగా నవ్వుతూ.

"....."

"యా! మిమ్మల్ని అంచనా వేయగలిగాను. కాబట్టే ఇలా మౌల్డ్ చేసుకోగలిగాను..సరళమైన సంభాషణలు సమస్యల్ని విచ్ఛిన్నం చేయగలవు. ప్రేమమయ బంధాల్ని ఏర్పరచగలవు.. ఎప్పుడైనా-ఎక్కడైనా నేను చెప్పింది నా చదువు నేర్పిందే. ఇప్పుడు ప్రాక్టికల్‌గా చూశాను. సంపూర్ణ ఫలితం వచ్చింది" అంది నా భార్య తృప్తిగా.

నా మనసు పొంగింది.

నా బిడియం పూర్తిగా పోయింది.

మెచ్చుకోలుగా నా భార్యని చూశాను.

ఆమె మురిపెంగా నవ్వుతోంది.

☆